प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई - 400 001
**Department of Communication**, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai - 400 001 फोन/Phone: 022 - 2266 0502

తేదీ: 29/04/2024

## మహారాష్ట్ర లోని మాలెగావ్ నగరానికి చెందిన "ఇందిరా మహిళా సహకారి బ్యాంక్ లిమిటెడ్" పై అపరాధ రుసుమును విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్.

"నామమాత్ర సభ్యత్వము నకు సంబంధించిన విధానము, ఆచరణ" - పట్టణ సహకార బ్యాంకులు" మరియు "పట్టణ సహకార బ్యాంకుల నియమ నిభంధనలను బహిరంగ పరచుట" కు బధించి భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించిన కారణం వల్ల **మహారాష్ట్ర లోని మాలెగావ్ నగరానికి చెందిన "ఇందిరా మహిళా సహకారి బ్యాంక్ లిమిటెడ్"** మీద భారతీయ రిజర్వ్ బ్యాంకు 10-04-2024 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రు 75,000 (డెభై ఐదు వేల రూపాయలు మాత్రమే) అపరాధ రుసుమును విధించింది. బ్యాంకుల నియంత్రణ చట్టం 1949 లోని 47A (i)(C), 46(4)(i) మరియు 56 విభాగాలలోని నిబంధనలకు అనుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొంటూ ఈ అపరాధ రుసుమును విధించింది.

ఈ బ్యాంకు యొక్క ఆర్ధిక స్థితిగతులపై 31-03-2023 తేదీన భారతీయ రిజర్వ్ బ్యాంకు చట్టబద్ధమైన విచారణ జరిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన మార్గ నిర్దేశకాలను సదరు బ్యాంక్ నామ మాత్ర సభ్యులకు పరిమితికి మించి రుణాలు మంజూరు చేసినట్లు గుర్తించి సదరు బ్యాంక్ మీద ఎందుకు చర్య తీసుకొనకూడదో వివరించాలంటూ ఒక నోటిసు ను జారీ చేసింది.

ఈ నోటీసుకు బ్యాంకు వారు పంపిన ప్రత్యుత్తరము, దాఖలు పరచిన అదనపు సమాచారము మరియు మౌఖిక సమర్పణల ఆధారంగా సదరు బ్యాంక్ పై అపరాధ రుసుమును విధించింది.

నియమ నిబంధనలను సరిగా పాటించని కారణంగా ఈ చర్య తీసుకోబడింది. అంతే కాని బ్యాంకు యొక్క ఖాతాదారులు జరుపుతున్న లావాదేవీలు, ఒప్పందాలపై ఈ చర్య ఎటువంటి ప్రభావము చూపదు. అపరాధ రుసుము విధించినప్పటికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ సదరు బ్యాంక్ పైన మరేదైనా చర్య తీసుకొనే అధికారం కలిగి మంటుంది.

**(యోగేష్ దయాళ్)**
ముఖ్య నిర్వహణ అధికారి

పత్రికా విడుదల: 2024-2025/212